నియోజకవర్గ MLA
ప్రజా 'వార' పత్రిక
సంపుటి-8 సంచిక-49 హైదరాబాద్ ప్రధాన సంపాదకులు : ఎం.ఎస్.శంకర్ డిసెంబర్ 18-25, 2010 పేజీలు-16 వెల 5-00

# మధ్యంతరం తధ్యం!



(మాప్రత్యేక ప్రతినిధి)

ఆంధ్రాలో మధ్యంతర ఎన్నికలు అనివార్యం?

ఆంధ్రప్రదేశ్ మధ్యంతర ఎన్నికల దిశగా పయనిస్తోంది. దివంగత మహానేత, ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎన్నో వ్యయ ప్రయా సలకు ఓర్చి, ప్రజల విశేషాభిమానాన్ని చూరగొని రెండోసారి కాంగ్రేస్ పార్టీని అధికారం లోకి తెస్తే, కడి వెడు పాలకుండలో విషపు చుక్క మాదిరిగా వైఎస్ వ్యతిరేకుల స్వార్ధ ప్రయోజిత చింతన వల్ల కాంగ్రేస్ ప్రభుత్వం కూలిపోయే దిశగా ప్రయాణం చేస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడి కెళ్ళినా మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి తనయుడు యువనేత, కడప మాజీ ఎంపి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జపమే వినపడుతోంది. జగన్ లాంటి బలమైన నేతను కాంగ్రేస్ నుంచి

(మిగతా 6వ పేజీలో)

## రాహుల్‌గాంధీ ఒక విఫలమైన నాయకుడు

(మాప్రత్యేక ప్రతినిధి)



కాంగ్రేస్ కుటుంబ వారసుడు, భావి భారత ప్రధానిగా ప్రచారమవుతున్న రాహుల్ గాంధీ అతివాగుడుతనం కాంగ్రేస్ పార్టీ పుట్టి ముంచనుందా? రాహుల్ గాంధీకి రాజకీయ పరిణితి లేదని ఇటీవల ఆయన పలు సందర్భాల్లో చేసిన వ్యాఖ్యలే నిదర్శనం. రాహుల్ గాంధీని ఏదో విధంగా ప్రధాన మంత్రిని చేయాలనే కాంగ్రేస్ (మిగతా 5వ పేజీలో)

## జగన్ భయం

(మాప్రత్యేక ప్రతినిధి)



జగన్‌పార్టీ భయం కాంగ్రేస్‌నే కాదు తెలుగుదేశం పార్టీకి కూడా ఉందా అంటే అవును అనాల్సివస్తుందేమో! జగన్ తండ్రి మరణంతో కొనసాగించిన ఓదార్పు యాత్రకు జనం జేజేలు పలుకుతూ బ్రహ్మోరధం పట్టారు. కాంగ్రేస్ పార్టీకి రాజీనామా చేసి క్రొత్త పార్టీ పెడుతున్నానంటే శ్రీకాకుళం నుండి నెల్లూరు, అనంతపురం నుండి అదిలాబాద్ దాకా అనూహ్య స్పందన(మిగతా 14వ పేజీలో)

## లోపలి పేజీలలో...



ఈ లౌక్యం లోకేష్ కొరకేనా? (2వ పేజీలో)



పాఠకులు కావలెను (3వ పేజీలో)



తెలుగురైతుకు మంచిరోజు లొచ్చాయా? (4వ పేజీలో)



ఆదర్శ ఉపాధ్యాయుడు "మారం రాజు సత్యనారాయణరావు" (8,9వ పేజీలో)



జ"గన్" నాటకంలో కి"రన్" ఇరకాటం! (10వ పేజీలో)



తూర్పులో జగన్మోహనం (12వ పేజీలో)
నిధులిస్తాము బాగా పనిచేయండి (13వ పేజీలో)

# అందరినోటా-రైతుమాటే! ఎందుకు? తెలుగురైతుకు మంచిరోజులొచ్చాయా?



## వార్త-వ్యాఖ్య

బాకర్ మెరాజ్

నిజంగానే రాజకీయ నాయకులకు అన్నదాతపై ప్రేమ ముంచుకొచ్చిందా? 4నెలల్లో 5సార్లు ప్రకృతి ప్రకోపానికి రైతు గురికావడం యాదృచ్ఛికమే. ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) ఈ మధ్య తన నివేదికలో అతివృష్టి, అనావృష్టి వలన ప్రపంచానికి ఆహార భద్రత కరువవుతుందని తెలిపింది. ఆహారభద్రత కరువవడంతో పాటు, రైతులు, రైతు కూలీల పరిస్థితి దిగజారుతుందని, అన్నదాతల ఆత్మహత్యలు పెరిగే అవకాశం ఉందని, ఈ పరిస్థితులను నివారించడానికి ప్రపంచ స్థాయిలో పర్యావరణ పరిరక్షణకు, నీటియద్దడిని, వరద నీటిని తట్టుకోగల మేలు రకం వంగడాల అవసరం ఉందని, అందుకు పరిశోధనలు జరగాలని, వ్యవసాయాన్ని లాభసాటి వృత్తిగా మలిచేందుకు శాస్త్రీయ పద్ధతిలో సేద్యం కొత్తపుంతలు తొక్కాలని అభిలషించింది. గత సంవత్సరం అనుకోకుండా కురిసిన వర్షాల ఉధృతిలో క్యుమిలో నింబస్ మేఘాలలో నిరంతరం రైతు గురించిన తపనలో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ప్రాణవాయువులు కలిసిపోగా, వచ్చిన ప్రభుత్వాలకు ఈ ఉద్యమాల జడివానలో, రాజకీయ సంక్షోభపు సుడిగుండంలో చిక్కుకుని ప్రపంచ సంస్థఇచ్చిన నివేదికను పట్టించుకొనే తీరికే లేకపోయింది. రాజశేఖరరెడ్డి మరణించిన కొద్ది రోజులలోనే కృష్ణ, తుంగభద్రా నదులు ప్రకోపించి జిల్లాలకు జిల్లాలనే ముంచివేయగా ప్రభుత్వాలు అచేతన స్థితిలో పడిపోయాయి. అప్పటి నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు చోట్ల ఏర్పడిన ప్రత్యేక పరిస్థితులలో రైతుగురించి ఆలోచించే సమయం కూడా దొరకలేదు. మొక్కుబడిగా సహాయ పునరావాస కార్యక్రమాలను కాలంచెల్లిన బ్రిటిష్‌మాన్యువల్ ప్రకారమే చెల్లించి, మళ్ళీ రైతన్నను పట్టించుకోలేదు. ప్రకృతి ప్రకోపం ఇంకా తీరకుండా 4 నెలల్లో 5 సార్లు కుంభవృష్టిని కురిపించి చేతికొచ్చిన కూడును రైతునుండి లాగేసుకున్నాయి. ఏళ్ళతరబడి అధికారంలో ఉన్న కాంగ్రేస్, తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిణామాల్లో రైతుల శవాలపై చిల్లర ఏరుకొనే విధంగా వీధిన పడ్డాయి.

ఇదే అంశాన్ని లోక్ సత్తా నాయకుడు జయప్రకాశ్‌నారాయణ్ అసెంబ్లీలో ఎంతో నేర్పుగా వివరించి, 30-40 ఏళ్ళు రాజకీయ జీవితమున్న నేతల కళ్ళు తెరిపించడానికి ప్రయత్నించి సఫలమయ్యారు. ప్రపంచంలో ఏ ఉత్పత్తి దారుడుకాని తాను నష్టపోయిన వస్తువుకు పూర్తి పరిహారాన్ని పొందలేడు. అదేవిధంగా రైతుకూడా. రైతాంగ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని, దీర్ఘకాలిక వ్యూహాన్ని డా॥ జయప్రకాశ్‌నారాయణ్ ఎంతో ఓర్పుతో,

(మిగతా 4వ పేజీలో)